# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 02 జూన్, 2024 | పేజీలు : 4





**ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం**

# కౌంటింగ్‌ను ఏకాగ్రత్తతో నిర్వర్తించాలి

### ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ జెండగే



**ప్రజాపక్షం/యాదాద్రి :** కౌంటింగ్ పనులను పూర్తి ఏకాగ్రత్తతో నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. ఈ నెల 4న స్థానిక అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో 14 భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం సంబంధించి 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన కౌంటింగ్ పనుల దృష్ట్యా శనివారం కలెక్టరేటు సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్ కౌంటింగ్ సూపర్వైజర్లు, మైక్రో అబ్జర్వర్లకు పోస్టల్ బ్యాలెట్, ఇవిఎం కౌంటింగ్, ఇటిపిబిఎస్ కౌంటింగ్ విధులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రెండవ విడుత శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. కౌంటింగ్ నిర్వహణ పూర్తి ఏకాగ్రతతో కౌంటింగ్ నిర్వహణ పూర్తి ఏకాగ్రతతో నిర్వర్తించాలని, ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టరు వారికి సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జనగాం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు పింకేశ్ కుమార్, ఇబ్రహింపట్నం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కే.అనంతరెడ్డి, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహనప్రసాద్, జిల్లా లీడ్ మేనేజరు రామకృష్ణ, జిల్లా స్థాయి మాస్టం ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలకు లోబడే తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**ప్రజాపక్షం/ సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఎన్నికల నిబంధనలకు లోబడే ఏధికారులు ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే ఆవిర్భవ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేడుకల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామా, మండలాలు, జిల్లా స్థాయిలో జరిగే ఆవిర్భావ వేడుకలను ఎధ్నకల సంఘం నిబంధనలకు లోబడి చేపట్టాలని సూచించారు. ఐడిఓసిలోని కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉదయం 8:30 గంటలకు చేరుకోవాలని సూచించారు.

## నాటుసారా నిర్మూలనకు కృషి

### ఎస్పి రాహుల్ హెగే




# కౌంటింగ్ కేంద్రాల పరిశీలన



కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

**ప్రజాపక్షం/ సూర్యాపేట కలెక్టరేట్ :** నల్లగొండలోని శెట్టి దుప్పలపల్లిలో నిర్వహించే సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కౌంటింగ్ కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కౌంటింగ్ కేంద్రంలో 14 ఏర్పాటు చేసి 23 రౌండ్లలో ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విద్యుత్, సిసి కెమెరాలుతో పాటు కౌంటింగ్ సిబ్బందికి కావాల్సిన సౌకర్యాలను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట తహసీల్దార్లు నాగార్జునరెడ్డి, సాయి గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి రూపేందర్ సింగ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుదిశ్వాస వరకు మీతోనే నా ప్రయాణం

### ఎంఎల్ఎ వీరేశం



**ప్రజాపక్షం/(నల్లగొండ) నకిరేకల్ :** నకిరేకల్ ఎంఎల్‌ఏ వేముల వీరేశం 47 వ జన్మదినం వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని పలు దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అభిమానులు నడుమ భారీ ర్యాలీతో, కోలాటాలు, ఆటపాటలతో, అభిమానులు కేరింతల నడుమ కోలాహాలంగా, మెయిన్ రోడ్డు నందు గజమాలతో సత్కారం పొంది పన్నాలగూడెంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుక సభలో కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో తనకు అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని నిత్యం వారికి సేవకుడిగా ఉంటానన్నారు. నేను రాజకీయాల్లోకి పేద ప్రజల న్యాయం చేయడం కోసం వచ్చానని ఓటు వేసిన ప్రతి ఒక్కరిని కాపాడుకుంటానని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది జిల్లాలో ఉన్న రెండు పార్లమెంట్ సీట్లు కాంగ్రెస్సే గెలువబోతుందని ప్రతి సంక్షేమ పథకం ప్రతి గ్రామంలో అర్హులైన ప్రజలకు అందే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. బిఆర్ఎస్ నాయకులు నిత్యం కాంగ్రెస్ పార్టీపైన అసత్య ఆరోపణలు చేస్తున్నారు.వాటిని తిప్పికొట్టాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలో గంజాయి, డ్రగ్స్ దందాలు బంద్ చేపిస్తామని, అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు ప్రమాద భీమా పథకం తెస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎంఎల్‌ఏ మందుల సామేల్, మిర్యాలగూడ ఎంఎల్‌ఏ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, రాష్ట్ర నాయకులు దైద రవిందర్, చామల శ్రీనివాస్, పూజర్ల శంభయ్య, కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పశువుల దొంగలముఠా అరెస్ట్




**ప్రజాపక్షం/నల్లగొండ :** ఇటీవల కాలంలో తిరుమలగిరి సాగర్ మండలంలో తరుచుగా పశువుల దొంగతనాలు జరుగుతున్నాయని కొన్ని గ్రామాల రైతుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు నాగార్జునసాగర్ పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దొంగతనాలకి పాల్పడుతున్న మూఠాను అరెస్టు చేసి నిందితుల నుంచి రూ.2.85 లక్షలతో పాటు ఒక టాటా ఇన్ట్రా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు తెలిపారు. శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో పశువుల దొంగల ముఠాను మీడియా ముందు హాజరుపరిచి వివరాలను వెల్లడించారు. తిరుమలగి సాగర్ ప్రాంతానికి చెందిన సీత రామయ్య, బాలయ్య లకు చిలుకూరు మండలంకి చెందిన బానోతు మధు, గుగులోతు కృష్ణ ప్రసాద్,బానోతు దేవేందర్ లకి పశువుల వ్యాపారంలో పరిచయం ఏర్పడి చెడు వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలని తిరుమలగి సాగర్ ప్రాంతానికి నాగార్జునపేటతండా, చింతలపాలెం, తెట్టకుంటా, కొంపల్లి, సాపవత్ తండా గ్రామాలలో పలు దొంగతనాలకి పాల్పడినట్లు తెలిపారు. తిరుమలగిరి సాగర్ మండలంలో గత కొద్ది రోజులుగా పశువుల దొంగతనాలు జరుగుతున్నట్లు రైతులు ఫిర్యాదులు ఇవ్వడం జరిగిందని ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా శనివారం ఉదయం 10 గంటలకు తిరుమలగిరి సాగర్ ఎస్ఐ నారాయణరెడ్డి, సిబ్బంది శ్రీరాంపల్లి మెయిన్ రోడ్ పై వాహన తనిఖీలు చేస్తుండగా టాటా ఇన్ట్రా టిఎస్ 29టిబి3427 గల వాహనం హాలియా నుండి సాగర్ వైపు వెళ్తుండగా అందులో వ్యక్తులు పోలీసులని చూసి వారి వాహనమును వెనకకు తిప్పుకొని పారిపోతుండగా పోలీసులు వెంబడించి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. పోలీసుల అదుపులో ఉన్న వారిని విచారించగా ఎండాకాలంలో రైతులు మేత గురించి వదిలిన పశువులను, కాపలా లేని పశువుల కొట్టాలని, ఊరిలో ఎవరు పట్టించుకొని పశువులను గుర్తించి పథకం ప్రకారం సమాచారం సేకరించి రాత్రి సమయంలో టాటా ఏసీ వాహనం లో వచ్చి పశువులని బలవంతంగా అందులో తీసుకెళ్లి కోదాడ, హైదరబాద్ సంతలకు తరలించి దొంగిలించిన పశువులను విక్రయిస్తున్నారని తెలిపారు. విక్రయించిన పశువులకు వచ్చిన డబ్బులను ఇరువురు వాటాలు వేసుకొని పంచుకోవడం జరుగుతుందని తెలియజేశారు. విలేకరుల సమావేశంలో నాగార్జునసాగర్ సిఐ బీసన్న, ఎస్ఐ నారాయణ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గురునాధం,కానిస్టేబుల్ లు నాగేశ్, నాగరాజు, హేమంత్,ప్రశాంత్ హొంగార్డ్ అంజి, శ్రీను, నర్సిరెడ్డి,శ్రీకాంత్ తదితరులు న్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎంఎల్ఎ పరామర్శ



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని వింజమూర్ గ్రామానికి చెందిన నిమ్మ వెంకయ్య, యాచారం సీతయ్య భార్య కిష్టమ్మ ఇటీవల కాలంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ శనివారం వింజమూరు గ్రామానికి చేరుకుని మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వెంకయ్య, కిష్టమ్మ మృతి బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. రవీంద్ర కుమార్ వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్ రావు, వింజమూరి రవి, అక్రమ్ యాదవ్, దండేటికర్ విజయ్ ప్రసాద్, జంగయ్య, బిచ్చానాయక్, ఆరెకంటి రాధాకృష్ణ, వీరయ్య, శంకరయ్య, రాములు, చంద్రయ్య, బాలయ్య, చిన్న, కుమార్, కోటి, మురళీ, చంద్రయ్య, సీతయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, మరిబాబు తదితరులు ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** పట్టణంలోని శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో కొలువై యున్న శ్రీ ఆంజనేయ స్వామి జయంతిని పునస్కరించుకుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం తెల్లవారుజామునుండే ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు గుండెపూడి జానకిరామశర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా స్వామి వారికి పంచామృత అభిషేకం సిందూర లేపనం ఆష్టోత్తర శతనామావళి పూజ అర్చనలు శ్రీహనుద్గాయత్రి యజ్ఞం సహాయ అర్చకులు బ్రహ్మ శ్రీఉత్తరపల్లి నర్సింహ్మాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అన్న దాతలు బండారు శ్రీను గీత దంపతులు, పసునూరి దయాకర్ వాసవి, పసునూరి శ్రీనివాస్ వరలక్ష్మి, పసునూరి ప్రహ్లాద్, బ్రదర్స్ పట్టాల దిలిప్ కుమార్ కమల, బొక్క భూపాల్ రెడ్డి కనకమ్మ, వడ్డెగొని నర్సింహ్మ నాగమణి, మేకల రాజిరెడ్డి అరుణా, అల్లంపల్లి కిషన్ పద్మ, జేరిపోతుల భారత్ నాగలక్ష్మి, యాద వెంకన్న సునీత, జక్కలి శ్రీనివాస్, పసునూరి రమేష్ పద్మ, రేపాల శివశంకర్ చైతన్య, కొండ క్రిష్ణ, బొంబాయి శ్రీను అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎ రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం /మునుగోడు :** మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలు శనివారం మునుగోడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి, మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ 200 మంది కార్యకర్తలు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీద ఉన్న అభిమానంతో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కుమ్మం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,వేంరెడ్డి జితేందర్ రెడ్డి, వేంరెడ్డి సురేందర్ రెడ్డి, వట్టి కోటి శేఖర్, జాజుల అంజయ్య,జాల ఎంకన్న యాదవ్, బూడిద లింగయ్య యాదవ్,పాలకూరి యాదయ్య, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, చెరుకుపల్లి వెంకన్న,మిర్యాల వెంకన్న, సాగర్ల లింగస్వామి,జిట్టగోని యాదయ్య, పందుల భస్కర్,జిట్టాగోని సైదులు,జంగిలి నాగరాజు, సులేమాన్, తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ వర్సిటీ తెలుగు విభాగాధిపతిగా పిల్లలమర్రి




**ప్రజాపక్షం/చిట్యాల :** హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటి విభాగాధిపతిగా నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త ఆచార్య పిల్లలమర్రి రాములు బాధ్యతలను స్వీకరించారు. నేరడ గ్రామంలోని నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించిన రాములు ప్రముఖ వక్తగా, కవిగా, సాహితీవేత్తగా ఈ ప్రాంతానికి సుపరిచితుడు. ఈ ప్రాంత వాసి ఉన్నతమైన పదవిని అలంకరించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాములు విద్యాభ్యాసం పూర్తిగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలోనే కొనసాగింది.

**ప్రముఖుల అభినందనలు :**

ఉన్నత పదవిని అలంకరించిన రాములును పట్టణంలోని ప్రమోద సాహితీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కందిమళ్ల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి రవిందర్ రెడ్డి, సమన్వయకర్త ఎల్లోజు బ్రహ్మాచారిలు అభినందనలు తెలిపారు. అలాగే ప్రముఖ సాహితీ విమర్శకులు సాగర్ల సత్తయ్య, ప్రముఖ చారిత్రక గ్రామ నామాల పరిశోధకులు డాక్టర్ మండల స్వామి, సాహితి విశ్లేషకులు పెరుమాళ్ళ ఆనంద్, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కుకుడాల గోవర్ధన్ తదితరులు అభినందనలు తెలిపారు.

## రక్తంతో ఎంఎల్ఎ వేముల చిత్రపటం



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** యువకుల గుండెల్లో గుడి కట్టుకుని ఆరాధించబడుతున్న నకిరేకల్ నియోజకవర్గ ఎంఎల్ఏ వేముల వీరేశంను ఆదరించడంలో మరో మెట్టును ఎక్కించిన అభిమాని వైనం. శనివారం ఎంఎల్ఏ వేముల వీరేశం 47 వ పుట్టినరోజును పురస్కరించుకొని నార్కట్‌పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన కొర్వి శివరాం తన రక్తపు చుక్కలతో నిలువెత్తు ఆరాధిస్తున్న ఎంఎల్ఏ చిత్రపటాన్ని బహుమానంగా చిత్రీకరించారు. వీరేశం పై అభిమానం మాటల్లో కాదు జీవితాల్లో ఊపిరిగా మారరాని ఈ చిత్రపటం ద్వారా చెప్పకనే చెప్పుకొచ్చిన అభిమానం. తమ ప్రాణం ఉన్నంత వరకు ఆయన బాటలోనే ఆయన వెన్నంటు ఉంటామని మరోసారి నిరూపించారు.

## యువత క్రీడల్లో రాణించాలి



**ప్రజాపక్షం/డిండి :** యువత క్రీడల్లో రాణించాలని క్రీడల వల్ల శరీర దృడత్వంతో పాటు సమాజంలో గౌరవం లభిస్తుందని సివిల్ సప్లయ్ దేవరకొండ డిటిసిఎస్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం డిండి డిసిసి క్రికెట్ క్లబ్ తరుపున క్రీడాకారులకు శ్రీనివాస్ గౌడ్ తండ్రి దేవరకొండ మాజీ సర్పంచ్ స్వర్గీయ హన్మంతు చంద్రన్న పేరు మీదగా ఏర్పాటు చేయబడ్డ హన్మంతు చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 15వేల విలువ గల చెక్‌ను అందజేశారు.

## డివిజన్‌స్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ ప్రారంభం

**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు శనివారం సాయంత్రం డివిజన్ స్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ ను అధ్యక్షులు ఎన్‌విటి, తిమ్మాపురం సింగిల్ విండో చైర్మన్ శ్రీశైలం యాదవ్, తెలంగాణ ఏపి చీప్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్, గౌరవ అధ్యక్షులు పంతులాల్‌నాయక్ కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అధ్యక్షుడు ఎన్‌విటి మాట్లాడుతూ క్రీడాకారులకు, కళాకారులకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. దాదాపు 104 మంది బెల్ట్ టెస్ట్‌లో పాల్గొన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, కరాటే మాస్టర్ శ్రీను, భాస్కర్, జగన్, రాంబాబు, సురేష్,సంజయ్, చంద్రకళ, సైదులు, వెంకట్, సురేష్,ప్రసన్న, క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్ల పంపిణీ

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** నకిరేకల్ ఎంఎల్ఏ వేముల వీరేశం పుట్టినరోజును పురస్కరించుకొని అభిమానులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య, చెరువుగట్టు దేవస్థాన మాజీ డైరెక్టర్ గడ్డం పశుపతి, మాదాసు నరసింహ ఏపీ లింగోటం మాజీ సర్పంచ్ నూకల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పనుల పరిశీలన



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** అమ్మ ఆదర్శ పాఠశాల కింద మంజూరైన పనులను పాఠశాలల పునః ప్రారంభమవుతున్న దృష్ట్యా శనివారం ఎంపీడీవో ఎం.శేషగిరిశర్మ పరిశీలించారు. మండలంలోని పలు పాఠశాలలలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. తరగతి గదుల్లో ఫ్యాన్స్, ట్యూబ్‌లైట్స్, తాగునీటి వసతి, టాయ్‌లెట్స్ నిర్మాణం, మైన్ రిపేర్లు మొదలైన పనులు ఆయన పరిశీలించి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అమ్మ ఆదర్శపాఠశాల కింద మంజూరు చేయబడిన పనులనల్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రధానోపాధ్యాలు, కమిటీ ఛైర్మన్ ఏజెన్సీ నిర్ణయించి సమయం ఈనెల 5లోపు పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట పీఆర్ ఏఈ ఆదినారాయణ ఉన్నారు.

## ఆశా వర్కర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పెండింగ్‌లో ఉన్న ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు గౌతం రెడ్డి, పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి కోరారు. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని బంగారుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, రూ.50లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బంటు రామారావు, పద్మ, కవిత, రామలక్ష్మి తదతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కొండమల్లేపల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు అన్నారు. శనివారం పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సన్నాహక సమీక్ష సమావేశంలో ఆయన విద్యార్థుల తల్లితండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మెరుగైన విద్య గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వం అందించే అన్ని రకాల సదుపాయాలను వినియోగించుకోవాలని తల్లితండ్రులకు సూచించారు. తమ పాఠశాలలో చదివిన చాలా మంది విద్యార్థులు మేరిట్ స్కాలర్ షిప్‌లు పొందడంతో పాటు, బాసర, ఐఐఐటిలో సీట్లు సాధించారని అన్నారు. ఈనెల 12వ తేదిన పాఠశాల పునప్రారంభం అవుతుందని తల్లితండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని అన్నారు. ఈసమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు కొర్ర లోక్యానాయక్, నల్ల నర్సింహా, సీతారాం, సైదానాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ వస్కుల సుమలత, విద్యార్థులు, వారి తల్లితండ్రుల తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/ సూర్యాపేట(పెన్‌పహడ్) :** రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న పొదుపు కమ్యూనిటి కోఆర్డీనేటర్ ఐతరాజు చెన్నయ్య(49) శనివారం మృతి చెందారు. ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన ఐతరాజు చెన్నయ్య మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో గత 21 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం విధుల్లో భాగంగా కార్యాలాయనికి వచ్చి తిరిగి సాయంత్రం ఇంటికి వెళ్తుండగా పెన్‌పహదూపహడ్ రహదారిపై మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా మార్గమధ్యలో గేదెలు అడ్డురోవడంతో వాటిని తప్పించబోయి కిందపడడంతో రాత్రి వరకు ఎవ్వరు గమనించలేదు. దీంతో రాత్రి అటుగా వెళ్తున్న గ్రామానికి చెందిన మామిడి శ్రీరాములు, మేకల భద్రయ్యలు స్పృహతప్పి పడిపోయిన చెన్నయ్యను గుర్తించి 108కు సమాచారం ఇవ్వడంతో సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని కుమారుడు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. చెన్నయ్య మృతి పట్ల ఉద్యోగులు, మహిళ సంఘాల సభ్యులు, స్నేహితులు సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పటేల్ రమేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ సూర్యాపేట టౌన్ :** నిత్యం ప్రజల కోసం పని చేసే నాయకుడు తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఊర రాంమూర్తి యాదవ్, గట్టు శ్రీనివాస్, వెలుగు వెంకన్నలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి నాయకుడిగా రమేష్ రెడ్డి పేరుప్రఖ్యాతలు సాధించారని అన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు పొందాలని ఆకాంభించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్, నాయకులు ఫరూక్, పిల్లల రమేష్ నాయుడు, గాయం కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై పోరాడిన కామ్రేడ్ మైసయ్య



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజాసమస్యలపై పోరాడిన యోధుడు కామ్రేడ్ మండవ మైసయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శనివారం మండలం లోని పొనుగోడు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ మైసయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది.మల్లు నాగార్జునరెడ్డి మైసయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొనుగోడు గ్రామంలో సిపిఎం పార్టీ నిర్మాణాన్ని విస్తరించడంలో, ఉద్యమాన్ని కాపాడటంలో మైసయ్య పాత్ర మరువలేనిదన్నారు.అందే నరసయ్య,సుందరి బసవయ్యలు చేపట్టిన ఎర్రజెండా బాటలో నడుస్తూ ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. గ్రామంలో సిపిఎం పార్టీ సర్పంచ్,ఎంపిటిసిగా గెలిపించడంలో కామ్రేడ్ మైసయ్య కీలకపాత్ర పోషించి గ్రామాభివృద్ధికి,ప్రజాసమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం నిర్వహించాడన్నారు.కామ్రేడ్ మైసయ్య మృతి పట్ల సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పక్షాన వారి కుటుంబానికి సంతాపం, సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కోట గోపి,షేక్ యాకూబ్, నందిపాటి మట్టయ్య,తుమ్మల సైదయ్య,దోసపాటి భిక్షం,బొల్లేపల్లి శ్రీనివాస్,చామకూరి వెంకటప్పయ్య,మండవ వెంకటేశ్వర్లు, సైదులు,తిరుపయ్య,సుందరయ్య పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



**ప్రజాపక్షం/ సూర్యాపేట టౌన్ :** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని సుధాకర్ విపిసి ఎండి, ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహాదేవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అలంకార్ బజారులో శ్రీరామ్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో మీలా మాహావేద్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిమార్గాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం ట్రస్టు సభ్యులు కాసం జగన్ సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మంత్రిమూర్తి ఆదిత్యమూర్తి, ట్రస్టు నిర్వహకులు తోట శ్యాం ప్రసాద్, గుడిపాటి సురేష్, బుర్లే మధు, శంకర్, వెంకట్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిఒడబ్ల్యు రాజకీయ శిక్షణను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/ సూర్యాపేట :** నేడు, రేపు జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక ఆర్ఎస్ఎస్ భావజాలం వ్యాప్తి చేయడంలో భాగంగా భక్తి ముసుగులో ప్రజలను తప్పిదారి పట్టిస్తూ మహిళలను వంటింటికే పరిమితం చేసే కుట్ర చేస్తున్నారని అన్నారు. మతోన్మాద, మనువాద భావజాలలను రెచ్చగోడుతూ పితృస్వామ్యాన్ని దేశంలో విస్తృతం చేసి మహిళల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి మోడీ కుట్రలను అడ్డుకోకపోతే మహిళలలు తమ హక్కులు, స్వేచ్ఛను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. జూన్ 2,3 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మరసాని చంద్రకళ, కొత్తపల్లి రేణుక, ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్య ఆశయాలను కొనసాగిద్దాం




**ప్రజాపక్షం/మోటకొండూరు :** గట్టికొప్పుల లింగయ్య ఆశయాలను కొనసాగిద్దామని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత యువత పై ఉన్నదని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆయన శనివారం మండలంలోని వర్టూర్‌లో సిపిఐ సీనియర్ నాయకులు గట్టిగొప్పుల లింగయ్య 3వ వర్ధంతి సందర్భంగా పాల్గొని లింగయ్య స్థూపానికి ఆయన కుటుంబ సభ్యులు, సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యంలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వర్టూర్ గ్రామ శాఖ కార్యదర్శి సుధాగాని వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ లింగయ్య బాల్యంలో కమ్యూనిస్టు బావాలకు ఆకర్షితుడై పార్టీ సభ్యత్వం తీసుకొని అంచెలంచెలుగా ఎదిగి ఆరుట్ల సోదరులతో సాయుధ పోరాటంలో పాల్గొని రైతు సంఘం నాయకునిగా ఎన్నికై నీటి సంఘం చైర్మన్‌గా గెలిచారని, రెండు పర్యాయాలు వర్టూర్ సర్పంచిగా పోటీ చేసి ఒక్క ఓటుతో ఓడిపోవడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల హైస్కూల్‌లో 20042005 సంవత్సరానికి గాను పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరయ్య, గణిత ఉపాధ్యాయులు రామలింగయ్య, శ్యాంప్రసాద్, రవీందర్, వెంకటేశ్వర్లు, సోమేశ్వర్, విష్ణు, కృష్ణమాచార్యులు, నర్సయ్య, పూర్వ విద్యార్థులు రాజశేఖర్, నరేందర్, రాజు, సైదులు, వెంకన్న, సోమనర్సయ్య, మహేందర్, సత్యనారాయణరాజు, నాగరాజు, ప్రసాద్, శ్రవణ్, సంధ్య, స్వప్న, మమత, జ్యోతి, బిందు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కోదాడ :** పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి జయంతి, ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శనివారం కన్నుల పండుగగా నిర్వహించారు.తెల్లవారుజాము నుండి అభిషేకాలు, ఆకుపూజలు నిర్వహిచారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 2వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. జై హనుమాన్ నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి.

**రామాలయంలో...** పట్టణంలోని రామాలయంలో అభయాంజనేయస్వామి జయంతి వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిషేకాలు, ఆకుపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్,సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

**గుంటిరఘునాథస్వామి ఆలయంలో ...** పట్టణ పరిధిలోని గుంటి రఘునాథస్వామి ఆలయంలో అభయాంజనేయస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గునుగుండ్ల రంగయ్య,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**నల్లబండగూడెంలో...**మండల పరిధిలోని నల్లబండగూడెం ఆంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయస్వామి జయంతి సందర్భంగా శనివారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముంద్ర రంగారావు, రామారావు, శివరామకృష్ణ, మాజీ ఎంపిటిసి అలసగాని శరభేశ్వరరావు, నేలమల్లి నారాయణ, ముంద్ర రమేష్, శ్రీనివాసరావు, గోపి, నల్లపాటి ఆదినారాయణ,నరిసింహారావు,ప్రతాప్ పాల్గొన్నారు.

**ద్వారకుంటలో...** మండల పరిధిలోని ద్వారకుంటలో ఆంజనేయస్వామి విగ్రహానికి హనుమాన్ జయంతి సందర్భంగా 108 లీటర్ల పాలతో అభిషేకం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. అర్చకులు వంగిపురపు వవన్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెర్నేని వెంకటరత్నం, బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# విత్తనాల కొనుగోలుపై అవగాహన ఉండాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి శాలిని అన్నారు. శనివారం ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మరియు వానకాలం సాగు సన్నదాతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్ పై వివరాలను సరిచూసుకొని ఇతరాలు కొనుగోలు చేశాక బిల్లు రసీదు తప్పకుండా తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఎవరైనా లూస్ విత్తనాలు అమ్మితే వాటిని తీసుకోకూడదు అని లూజు విత్తనాలు అమ్మే వారి సమాచారం వ్యవసాయ శాఖ వారికి చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి, రైతులు యాకోబు, సత్య నారాయణ, అన్నం సిద్ధులు, మహేష్, రాజు, సురేష్, రామ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గడ్డమీది జనార్ధన్ కుటుంబ సభ్యులను గ్రామానికి చెందిన యువకులు పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచెర్ల సిద్ధులు, సిరిగిరి స్వామి, బుగ్గ నరేష్, సైదాపురం సురేష్, బుగ్గ నవీన్, సిరిగిరి సారయ్య, బోడ నరేష్, సుధగాని నరేందర్, బొడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/ రామన్నపేట :** మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమణిబాలనరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జినుకల ప్రభాకర్, ఎండి.జమీరొద్దీన్, జెల్లా వెంకటేశ్, ఎండి.అక్రమ్, పృద్వీరాజ్, సాల్వేరు లింగం, మహబూబ్అలీ, తదితరులు పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే వీరేశం జన్మదినం సందర్భంగా ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గంగుల వెంకటరాజిరెడ్డి, సిరగిరెడ్డి మల్లారెడ్డి, జినుకుల ప్రభాకర్, బాలకిషన్, మాజీ సర్పంచ్ గోదాసు శిరీషపృద్వీరాజ్, జెల్లా వెంకటేశం, బొక్క పురుషోత్తంరెడ్డి, ఎండి.అక్రమ్, సాల్వేరు లింగం, రామిని రమేష్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** అమరజీవి భువనగిరి పట్టణ మాజీ కార్యదర్శి, సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బట్టుపల్లి శ్రీనివాస్ 13వ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కోసం ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం సింగన్నగూడెం చౌరస్తాలో బట్టుపల్లి శ్రీనువాస్ 13వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టుపల్లి శ్రీనివాస్ ప్రజా జీవితంలో నిరంతరం ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తిగా ప్రజల హృదయాల్లో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గద్దె నరసింహ, గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, దండు గిరి, ఓవల్దాస్ అంజయ్య, బ్రహ్మం,రవి కొలుపుల వివేక్,చింతల శివ, బాలమని, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# అమరుల కళలను నెరవేర్చాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1600 మంది ఆత్మబలిదానాలు చేసుకుంటే వచ్చిన రాష్ట్రంలో ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు అన్నారు. తెలంగాణ ఆవిర్భవించి పదేళ్లు అవుతున్న సందర్భంగా శనివారం తెలంగాణ విద్యావంతుల వేదిక, సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి అమరులకు స్మృతి దీపం వెలిగించి స్మరించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల కుటుంబాలకి ఇస్తానన్న ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగాలతో సరిపెట్టారన్నారు.తెలంగాణ ఉద్యమ ట్యాగ్ లైనైన నీళ్లు నిధులు నియామకాలు సజీవంగానే ఉన్నాయన్నారు.సమైక్య పాలనలో కృష్ణా నదీ జలాలలో ఎంత వాటా దక్కిందో స్వరాష్ట్రంలో కూడా అంతే వాటా దక్కింది తప్ప అదనంగా ఒక టిఎంసి కూడా రాలేదన్నారు. తెలంగాణలో దక్షిణ ప్రాంతంలో ప్రాజెక్టులను పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను నియంతృత్వ విధానాలను అమలు చేయకుండా నూతన ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల పైన దృష్టి పెట్టి అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య, నాయకులు ఎం.నాగయ్య,ఖుర్షీద్ మియా, జగతి,టి.వెంకటేశ్వర్లు,వెంకులు,ఏడుకొండలు, కె.వీరయ్య,కాశయ్య,ఆర్ విజయకుమార్, ఇందూరి సాగర్, అయితగోని జనార్దన్ గౌడ్,నవీన్, వంగాల సురేందర్, చంటి,గణేష్,తదితరులు పాల్గొన్నారు.



## అమరులకు నివాళులు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** కేసిఆర్ పిలుపు మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సంధర్బంగా భువనగిరిలో బిఆర్ఎస్ ఆద్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద పుష్ప గుచ్చలు సమర్పించి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జడల అమరేందర్ గౌడ్, కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయినా ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, భువనగిరి పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, భువనగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, నీల ఓం ప్రకాష్ గౌడ్, ర్యాకెల శ్రీనివాస్, అబ్బగాని వెంకట్ గౌడ్, ఇత్తబోయిన గోపాల్, ఖాజ ఉద్దీన్, తాడెం రాజశేఖర్, కాజాం, ముజీబ్, నాగు, బబ్లూ, సురేష్, సుభాష్, యువ నయకులు నాగారం సూరజ్, అజయ్, శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేడు బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/కొండ-మల్లేపల్లి :** నేడు కొండమల్లేపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఉదయం 5.45 నిమిషాల నుండి 9.45 నిమిషాల వరకు బొడ్రాయి ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు, వేద బ్రహ్మనోత్తముల మంత్రోచ్ఛరణతో మంగళ ప్రథంగా జరపబడును. అనంతరం గ్రామ దేవతలకు పూజలు బోనాలు సమర్పిస్తారు. సకాలంలో గ్రామ దేవతల అనుగ్రహం పొంది బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని బొడ్రాయి ఉత్సవ కమిటి వారు గ్రామ ప్రజలను కోరారు.

## ప్రముఖ వ్యాపారవేత్తకు సన్మానం



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గుండు శ్రీశైలంను హనుమాన్ జయంతి సందర్భంగా సన్మానించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా ఉమామహేశ్వర దేవస్థానం లడ్డు ప్రసాదాన్ని అందజేసి శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు హెచ్ఎంటీవీ రిపోర్టర్ గుండు మహేందర్, సత్య రిపోర్టర్ గుండు మధుసూదన్, వార్త రిపోర్టర్ కూల్ల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణం తనిఖీ చేసిన డిఏఒ



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఎరువులు, విత్తనాల దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా షాపులలో విత్తనాలను, ఎరువుల బస్తాలను, పలు రకాల మందులను పరిశీలించి చూశారు. అలాగే రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పావని తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ట్రాన్స్‌పోర్టు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండలంలోని దండుమల్కాపురం గ్రామంలో ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల వ్యతిరేక విధానాలు కోనసాగిస్తుందని విమర్శించారు. మోటారు వాహనాలకు విపరితమైన ట్యాక్స్ పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సుంకరి రమేష్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, యూనియన్ ప్రధాన కార్యదర్శి బలవంత్ రెడ్డి, నాయకులు సూరి, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ, లింగస్వామి, యాదయ్య, నర్సింహ్మా తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా ఆంజనేయస్వామి జన్మదినోత్సవం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** శ్రీ ఆంజనేయ సహిత శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం మాసుకుంటలో శ్రీ ఆంజనేయ స్వామి జన్మదిన మహోత్సవం అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ పూజారి కృష్ణ పండ, పెరంబుదూర్ శ్రీధర్, అభిలాష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణాహుతితో పూజా కార్యక్రమాలు ముగిశాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, ధర్మకర్తలు చింతరాజు, గడ్డం నరేందర్, నీల కృష్ణ , మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు కౌన్సిలర్ కిరణ్, డిజిఓ అధ్యక్షుడు మందడు ఉపేందర్ రెడి దితరులు పాల్గొన్నారు.